# ఆయుర్వేదంతో వెన్నునొప్పులు మటుమాయం

## ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ ప్రశాంత్ ఆచార్య

**బెంగుళూరు, నవంబరు 12(ఆన్‌లైన్‌ప్రతినిధి)**

పురాతన భారతీయ వైద్యపద్ధతి లో ఆయుర్వేద చికిత్సా విధానం ఒకటి. 21వ శతాబ్ధంలో కూడా ఈ ఆయుర్వేద చికిత్సావిధానం తన ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను ఎంతమాత్రం కోల్పోకపోవడం నిజంగానే విడ్డూరం. గతలో కేవలం కొన్ని వ్యాధులకు మాత్రమే పరిమితమైన ఆయుర్వేద వైద్యపద్ధతి క్రమేపి అన్నిరకాల రుగ్మతలకు దివ్య ఔషధంలా పనిచేస్తూ ఆధునిక వైద్యప్రక్రియను సైతం ఔరా అనిపిస్తోంది. మరికొన్ని చోట్ల ప్రాచీన ఆయుర్వేద విధానానికి ఆధునిక మెరుగులు దిద్ది ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్ళేందుకు విస్తృత ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ దిశలో బెంగుళూరు ఇందిరానగర్‌లోని హెచ్‌ఎఎల్ 2వ స్టేజిలో గల అర్థ్ ఆయుర్వేద ఆరోగ్యకేంద్రం వెన్నుముక సంబంధ సమస్యలకు విజయవంతంగా చికిత్సలు నిర్వహిస్తూ నగర ప్రజలనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అందరినీ ఆకర్షిస్తోంది. ఈ వైద్య విధానప్రక్రియ గురించి స్వయంగా తెలిసినందుకు ఆన్‌లైన్ ప్రతినిధి అర్థ్ ఆయుర్వేద ఆరోగ్యకేంద్రం డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ ఎస్ ఆచార్య తో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999 ఆగస్టు 24న తమ కేంద్రం ప్రారంభమైనప్పటి నుండి 1000కి పైగా చికిత్సలు నిర్వహించిందని, వీటిలో వెన్నుముక సంబంధమైన చికిత్సలే అధికంగా ఉన్నాయన్నారు. వెన్నుముక రంగంపై ప్రత్యేకంగా పరిశోధనలు చేసి పిహెచ్‌డి తీసుకున్న ఆచార్య 1993 నుండి దేశవ్యాప్తంగా సంచరిస్తూ నిరంతర పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. నరాలు, కిడ్నీ సంబంధమైనటువంటి చికిత్సలకు కూడా అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్య పద్ధతిలో ఆపరేషన్ ద్వారా జరిగే ప్రక్రియ కంటే మెరుగైన ఫలితాలు వెలువడ్డాయని, వెన్ను నొప్పులను శాశ్వ తంగా నివారించామని చె ప్పారు. అశాస్త్రీయ పద్ధతులలో యోగా, వ్యాయామంచేయడం గంటల తరబడి అసౌకర్యంగా ఉండే ఆసనాలలో పనిచేయడం, ద్విచక్ర వాహనాలలో ఎక్కువసేపు ప్రయాణించడం వంటి కారణాలవల్ల వెన్ను నొప్పులు త్వరగా వస్తాయని ప్రశాంత్ అంటున్నారు. ఈ చికిత్సా కేంద్రంలో స్త్రీ, పరుషులకు విడివిడిగా చికిత్సచేసే థెరఫిస్టులు ఉన్నారని, వీరంతా శిక్షణ పొందినవారేనని చెప్పారు. ఆయుర్వేద విధానంలో పంచకర్మ విధానం ద్వారా రుగ్మతను సులభంగా నివారించడం జరుగుతుందని అంటూ తన ఆరేళ్ళ అనుభవంలో కేవలం మూడు కేసలు మినహా మిగతా అన్నింటినీ విజయవంతంగా పరిష్కరించినట్లు చెప్పారు. ఐటి రంగంలో పనిచేసే నిపుణులలో కూడా వెన్నునొప్పుల శాతం గణనీయంగా పెరుగుతుండడాన్ని గుర్తించామని చెబుతూ వెన్నునొప్పులను ప్రారంభంలో నిర్లక్ష్యంచేస్తే రానురాను ఫలితాలు తీవ్రంగా ఉంటాయని ప్రశాంత్ హెచ్చరిస్తున్నారు.



వెన్నెముక పనిచేసే విధానాన్ని వివరిస్తున్న అర్థ్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ ఎస్ ఆచార్య



ఆయుర్వేద దేవత ధన్వంతరి